జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రియాంక గాంధీ వాద్ర జన్మదిన వేడుకలు




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కొసం

ఖమ్మం

గురువారం 5 డిసెంబర్ 2024



## రిటైనింగ్ వాల్ నిర్మాణ భూసేకరణ

# ప్రాధాన్యతతో పూర్తి చేయాలి

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి







## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

# దొబ్బాల సౌజన్య కు శుభాకాంక్షలు

ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవ సారి ఎంపీకైన దోబ్బల సౌజన్య కి నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియ చేసారు




# అధికారులతో పాటు ఎవరినీ వదిలిపెట్టం.. పాడి కౌశిక్ రెడ్డి వార్నింగ్



నిధులు అడిగితే కాంగ్రెస్ నేతలు దౌర్జన్యం చేస్తున్నారని హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్ రెడ్డి తెలిపారు. తన నియోజకవర్గంలో 50 శాతమే రుణమాఫీ జరిగిందని తెలిపారు. మిగతా 50 శాతం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశానని పేర్కొన్నారు. కేసీఆర్ హయాంలో 18,500 కుటుంబాలకు దళిత బంధు ఇచ్చామని గుర్తుచేశారు. రెండో విడత దళితబంధు ఇవ్వాలని కోరామని చెప్పారు. మీరు బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరూ లేరని కాంగ్రెస్ నేతలను పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. రైతుల పక్షాన నిలబడుతామని స్పష్టం చేశారు. రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ అమ్ముడుపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే పదవి సంజయ్‌కు కేసీఆర్ పెట్టిన భిక్ష అని అన్నారు. దమ్ముంటే సంజయ్ రాజీనామా చేసి కాంగ్రెస్ టికెట్‌తో గెలవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ బీఫామ్‌తో గెలిచి సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేని అంటూ చెప్పుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ తరఫున గెలిచి కాంగ్రెస్ తరఫున మాట్లాడితే మేం చూస్తూ కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఏ పార్టీ అని అడిగితే దాడి చేసినట్టా అని నిలదీశారు. వందల మంది పోలీసులతో నన్ను లాక్కొచ్చారని చెప్పారు. కచ్చితంగా ప్రశ్నిస్తూనే ఉంటామని ఆయన స్పష్టంచేశారు. మూడేళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. అప్పుడు అధికారులతో పాటు ఎవరినీ వదిలేది లేదని స్పష్టం చేశారు. పోలీసులకు కేసీఆర్ ఏం తక్కువ చేశారని ప్రశ్నించారు.

కరీంనగర్ కలెక్టరేట్‌లో ఆదివారం నిర్వహించిన సమీక్షా సమావేశం రసాభాసగా మారింది. ప్రభుత్వ పథకాల గురించి చర్చ సమయంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడారు. ఈ సందర్భంగా సంజయ్‌ను కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఏ పార్టీ తరఫున మాట్లాడుతున్నావంటూ ప్రశ్నించారు. దళితులు, రైతుల పక్షాన కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. దీంతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహానికి గురయ్యారు. ఈ క్రమంలో పాడి కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం నెలకొంది. అది కాస్త తోపులాటకు దారితీయడంతో కౌశిక్ రెడ్డిని పోలీసులు బలవంతంగా బయటకు తీసుకెళ్లారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ఆయన్ను పోలీసులు బలవంతంగా బయటకు లాక్కెళ్లడం గమనార్హం.

## స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి.. హరీశ్‌రావు పిలుపు



స్వామి వివేకానంద స్ఫూర్తితో ముందుకు సాగాలని యువతకు మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. హిందూ మత ఔన్నత్యాన్ని, భారత దేశ సాంస్కృతిక, చారిత్రక వారసత్వం, వైభవాన్ని ప్రపంచ సర్వమత మహాసభలో స్వామి వివేకానంద చాటి చెప్పారని హరీశ్‌రావు అన్నారు. తన ప్రసంగాలతో భారత జాతిని మేల్కొల్పారని తెలిపారు. దేశ యువతలో ఆత్మ విశ్వాసాన్ని నింపడంతో పాటు వారికి కర్తవ్యాన్ని బోధించారని చెప్పారు. స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వామి వివేకానంద ఆశయాలను కొనసాగించాలన్నారు. అంతకుముందు ఉమ్మడి నల్గొండ జిల్లా సహా హైదరాబాద్‌లో లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎక్కడిక్కడ అరెస్టులు చేయడాన్ని, గృహ నిర్భంధం చేయడాన్ని హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడులను నిరసిస్తూ జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నా కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు పోలీసులు అక్రమ అరెస్టులకు తెర లేపడం దుర్మార్గమని మండిపడ్డారు. పోలీసు బలం ఉపయోగించి, ప్రతిపక్షాలను అణిచివేయా లని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. అక్రమ అరెస్టులు చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ ఉన్నాయి




నిజామాబాద్ : సీఎం రేవంత్ రెడ్డి మూలాలు ఆర్ఎస్ఎస్ ఉన్నాయి. అందుకే మైనారిటీల పట్ల ముఖ్యమంత్రి వివక్ష చూపుతున్నట్లున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గాంధీల కుటుంబాన్ని చూసి మైనారిటీలు కాంగ్రెస్ కు ఓట్లు వేశారు . కానీ, ఇప్పుడు మైనారిటీల నమ్మకాన్ని కాంగ్రెస్ పార్టీ వమ్ము చేస్తున్నదని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో ఒక్క మతకల్లోలం కూడా జరగలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే అనేక మతకల్లోలాలు జరిగాయని ఆరోపించారు. మతకల్లోలాలను నిరోధించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని? ప్రశ్నించారు. గంగా జమునా తెహజీబ్‌లా ఉన్న తెలంగాణలో చిచ్చుపెడుతున్నారు. మైనారిటీలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని మండిపడ్డారు. మైనారిటీ డిక్లరేషన్ అమలు ఏమైంది? మైనారిటీ డిక్లరేషన్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మైనారిటీ లకు కేటాయించిన బడ్జెట్‌లో కనీసం 25 శాతం కూడా ఖర్చు చేయలేదన్నారు. రూ.3000 వేల కోట్లు కేటాయించి కేవలం రూ.700 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. షాదీ ముబారక్ కింద రూ.1.6 లక్షలతో పాటు తులం బంగారం ఇస్తామని ఎగ్గొట్టారని విమర్శించారు. నిజామాబాద్‌లో తబ్లిఖీ జమాత్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు చేయాలి. బీఆర్ఎస్ హయాంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశామని గుర్తు చేశారు.

# క్రీడలు, మానసిక, శరీరక ఆరోగ్యానికి పెంపొందిస్తాయి

**-పి ఆర్ డి యు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

క్రీడలు మానసిక ,శరీరక, ఉల్లాసన్ని ఉత్సాహాన్ని ,ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పిఆర్డియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్పూర్తి షటిల్ అసోసియేషన్ ఎన్ ఎస్ సి గ్రౌండ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్స్ ట్రోఫీ షటిల్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతి ప్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా చిన్న, పెద్ద ఆడ, మగ తేడా లేకుండా అందరూ ఆటల పోటీలలో పాల్గొని ఆటలు ఆడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి పొందిన హుస్సేన్ ,కిన్నర లక్ష్మణ్, రఘు ద్వితీయ బహుమతి పొందిన సుభహాన్, రాజేందర్ ,వహీద్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట కుమార్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, క్రీడాకారులు గోపి, ఉపేందర్, ఆర్టీసీ సంపత్, భాస్కర్, సతీష్, రమేష్ ,చిన్న లక్ష్మణ్ ,మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్ చల్లగుళ్ల కు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం



**సత్తుపల్లి జనవరి12 ప్రజా జ్యోతి.**

లయన్ చల్లగుళ్ళ అప్పారావుకు స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం అవార్డును,శనివారం హైదరాబాద్ లోని త్యాగరాయ గాన సభ వేదికగా జరిగిన కార్యక్రమంలో,ఆయనకు అందజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న చల్లగుండ్ల అప్పారావు,రెండు తెలుగు రాష్ట్రాలలో,వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారిగా గుర్తించి ఈ పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శాంతి కృష్ణ మాట్లాడుతూ స్వామీజీ ఆదర్శ అయిన త్యాగము,సేవ,మానవసేవే మాధవసేవ,వ్యక్తినిర్మాణ విద్య,భారతీయ సంస్కృతి, పరిరక్షణతో పాటు, సర్వమత సమానత్వం, అన్ని వర్గాలకు ఉచిత గుణాత్మక విద్య,యోగా, సాధన మొదలైన విషయాలను నేటి యువతకు అవగాహన చేసుకుని,తమ జీవితాలలో అనుసరించాలని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాల్లో అప్పారావు విరివిగా పాల్గొనడం వల్ల అతని గుర్తించి,ఈ పురస్కారాన్ని అందజేశామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య అధ్యక్షత వహించారు. అలాగే సరస్వతి మాత ఉపాసకులు దైవజ్ఞ శర్మ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు కన్నెగంటి వెంకటరమణ, ప్రఖ్యాతి చిత్ర కళాకారుడు డాక్టర్ మండలి లక్ష్మణ బాబు,తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంఘ సభ్యులు డాక్టర్ పొడిశెట్టి విష్ణువర్ధన్, తెలుగు వెలుగు సాహితీ వేదిక వ్యవస్థాపక చైర్మన్ పురస్కార గ్రహీతలు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి**

ఆదివారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీ వాద్రా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లతో కలిసి మాట్లాడుతూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ లోక్ సభ సభ్యురాలు, మన ప్రియతమ నేత ప్రియాంక గాంధీ వాద్రా కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఈ దేశానికి ఎంత అవసరమని తన అన్న రాహుల్ గాంధీ తో భారత్ జోడో యాత్ర, భారత్ న్యాయ యాత్రతో దేశం అంతా పర్యటించి ప్రజా సమస్యలపై ఉక్కు పాదం మోపిన ముందుచూపు ఉన్న నాయకత్వం కలిగిన నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా ని పార్లమెంట్ సభ్యులుగా సభలో అధికారపక్ష పార్టీని ప్రశ్నల వర్షంతో ఇరుకులు పెట్టే విధానం ప్రజలకు అది చాలా అవసరమని అట్లాంటి నాయకత్వం కలిగిన నాయకురాలు ఈరోజు మన పార్లమెంట్లో ఉండటం మన దేశ ప్రజలకు అంత అవసరమని ముందు ముందు ఇంకా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి చేదోడు వాదోడుగా ఉండి మరిన్ని సేవలు అందించాలని వారు ఉన్నతమైన స్థాయిలో మరెన్నో పదవులు చేపట్టాలని కోరుకుంటున్నాను.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీ కాంప్ ఆఫీసు ఇన్చార్జి కొప్పుల చంద్రశేఖర్,మహిళా, ఐ ఎన్ టి యు సి ,సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతిచంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,మద్దినేని రమేష్, మాజీ ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా ఓబీసీ సెల్ ఉపా గజ్జెల్లి వెంకన్న, బిమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, బెజ్జం గంగాధర్,నగర కాంగ్రెస్ నాయకులు తూములూరి లక్ష్మీనరసింహారావు,కల్వకుంట్ల గోపాల్,బండి నాగేశ్వరరావు, భిక్షపతి రాథోడ్,సురేష్ నాయక్,న్యూకారపు వెంకటేశ్వరరావు, బోజేడ్ల సత్యనారాయణ, బచ్చలికూర నాగరాజు, కందుల శ్రీను, బడేమియా,జాని, పాషా, భవాని, రమాదేవి, చల్లా ప్రతీభరెడ్డి, జ్యోతి, చంద్రకళ, శ్రీలేఖ, లక్ష్మి, సమీరా, శ్రీశైలం, సాదే శంకర్, ఆలె సాయి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కూడార్తై మహోత్సవం





**సత్తుపల్లి జనవరి12 ప్రజా జ్యోతి.**

మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో గల సీతారామచంద్రస్వామి వారి ఆలయంలోకూడార్తై మహోత్సవాన్ని,ప్రముఖ ప్రవచనకర్త ఉపన్యాసరత్న శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య ఆధ్వర్యంలో శనివారం రాత్రి కూడాల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భక్తులందరూ కూడా శ్రద్ధగా పగలంతా ఉపవాసం ఉండి,రాత్రికి ఆనాడు గోదామ్మ తల్లి సుందర బాహు స్వామికి మొక్కిన మొక్కును చేర్చకుండానే స్వామి లో ఐక్యమైందని,మూడు వేల సంవత్సరాలు గడిచిన తరువాత వచ్చినటువంటి భగవద్ రామానుజాచార్య స్వామి చరిత్ర చదివి గోదాదేవి మొక్కింది అని, తెలుసుకొని ఆమె తరపున భగవద్ రామానుజాచార్య స్వామి108 గంగాలములతో దివ్య పాయస నివేదన సుందర బాబు స్వామికి సమర్పించారని,ఈ రోజున మనమందరం మన అమ్మ గోదాదేవి తరపున పెరుమాళ్ళకి 108 గంగాలముల తో పాయసాన్ని భక్తిశ్రద్ధలతో సమర్పిస్తున్నామని తెలిపారు. ప్రేమ ఉన్నవారు ఈ రోజు,ఆ రోజు అది కాకుండా ఎప్పుడైనా,మన పెద్దల,యొక్క కోరికలు నెరవేర్చుట మన బాధ్యత అని,గోదాదేవి మనకు చేసిన ఉపకారాన్ని తలుచుకుని ఆ తల్లిన మొక్కులు మనం తీర్చుట కనీసం మన బాధ్యత అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఒగ్గు పుల్లారెడ్డి,వసంత లక్ష్మి, భీమిరెడ్డి నరసింహారెడ్డి,గొర్ల శ్రీనివాసరెడ్డి,చింతల వెంకటరామిరెడ్డి, బాలకృష్ణారెడ్డి, రాఘవరెడ్డి కృష్ణస్వామి,రామారావు బాబురావు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద

**-బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి**



**పాలేరు జనవరి12 ప్రజా జ్యోతి**

ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న యువత దేశానికి అవసరమని తన బోధనలతో యువతలో స్ఫూర్తిని నింపిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యం,ఆత్మవిశ్వాసంతో సాదించలేనిది ఏమి లేదని యువతలో శక్తిని,ఆత్మస్థైర్యాన్ని నింపి దేశ భవిష్యత్తుని మార్చే శక్తి యువతకే ఉందని చాటి చెప్పి చైతన్య పరచిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కొనియాడారు.నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఉపేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో గుండా విజయ్ పాల్ రెడ్డి,బద్దం వెంకట్ రెడ్డి,పిట్టల వేణు,సామాజిక సేవకులు, రైల్వే ఉద్యోగి దాసోజు రవీంద్ర నాథ్ ఠాగూర్,స్థానికులు గోవింద వెంకట్, కొక్కిరేణి నరేష్,విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సత్తుపల్లి జనవరి12 ప్రజా జ్యోతి.



సత్తుపల్లి పట్టణం కాకతీయ డిగ్రీ కళాశాల 2009-12 బ్యాచ్ విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించారు. వివిధ ప్రాంతాలలో వివిధ హోదాలలో పనిచేస్తున్న విద్యార్థులందరూ ఒక్కచోట చేరి 2009వ సంవత్సరములో వారి పాత జ్ఞాపకాలు,అప్పటి పరిస్థితులు,ఆనాటి స్మృతుల తో చాలా ఆనందంగా గడిపారు. అంతేకాదు ఆనాటి విద్యార్థులలో కొందరు విద్యార్థులు మరియు అధ్యాపకులు కళాశాల సిబ్బంది వివిధ కారణాలతో మరణించిన వారిని జ్ఞాపకం చేసుకొని వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం మరియు కాకతీయ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ కూసంపుడి మధుసూదనరావు మాట్లాడుతూ,అప్పటి విద్యార్థులకు ఉన్న అంకితభావం,పట్టుదల ప్రేమ అభిమానం ఉన్నందుకు అభినందిస్తూ ఉన్నామన్నారు. భవిష్యత్తులో మీరు ఇంకా ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ తమ కళాశాలలో పనిచేసి మరణించిన వారిని జ్ఞాపకం చేసుకొని, ఉద్వేగానికి గురయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ జి వీరారెడ్డి, కళాశాల డైరెక్టర్స్ జి శ్రీనివాసరావు మరియు పి.ప్రవీణ్ రెడ్డి, గాయత్రి కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ సుబ్బారావు, తేజ ఒకేషనల్ కాలేజ్ ప్రిన్సిపాల్ సిహెచ్ ప్రభాకర్ రావు, అప్పటి అధ్యాపకులు ఎండి సలీం, కె శ్రీనివాసాచారి, టి వెంకట్రావు, ఎం అనిల్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ కాకతీయ డిగ్రీ కళాశాల మాకు మంచి భవిష్యత్తునిచ్చిందని అన్నారు. కాకతీయ డిగ్రీ కళాశాల మాకు క్రమశిక్షణ నేర్పింది,ఈరోజు మేము ఉన్నత స్థితిలో ఉన్నాము అంటే అది కేవలం కాకతీయ డిగ్రీ కళాశాలలో చదవటం వల్ల అని పేర్కొన్నారు. విద్యార్థులందరూ కళాశాల యాజమాన్యాన్ని మరియు అధ్యాపకులను శాలువా మెమొంటోస్ తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమాన్ని ఆనందంగా, ఆహ్లాదంగా ముగించారు.

# రిటైనింగ్ వాల్ నిర్మాణ భూసేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలి

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూమి సేకరణకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ, భూసేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వివరాలను, నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు నదీ తీరం వెంబడి రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రెండు వైపులా గోడ నిర్మాణానికి ప్రస్తుత అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నందు 5.1 కిలో మీటర్లు రూరల్ మండలం వైపు, 1.7 కిలో మీటర్ల ఖమ్మం అర్బన్ వైపు నిర్మించవచ్చని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం , భూ సేకరణపై పురోగతి వివరాలను ప్రతి రోజూ తెలియజేయాలని అన్నారు. మున్నేరు నది వద్ద క్లియర్ గా ఉన్న 8 కిలో మీటర్ల మేర ట్యాగింగ్ చేయాలని, ఫీల్డ్ లో పెద్ద ఎత్తున అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని అన్నారు. జనవరి 15 నుంచి భూ సేకరణ పురోగతిని ప్రతి రోజూ పర్యవేక్షిస్తానని మంత్రి అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పురోగతి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 15 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి చేసేందుకు రోజువారి పనుల ప్రగతితో షెడ్యూల్ రూపొందించి జనవరి 16 నాటికి సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములలో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగే లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రాధాన్యతతో రెవెన్యూ అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇరిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మధిర లో నందమూరి బాలకృష్ణ అభిమానుల సందడి

-డాకు మహారాజ్ సినిమా విడుదల సందర్భంగా థియేటర్ వద్ద తాళ్లూరి హరీష్ బాబు ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న అభిమానులు



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

సినీ నటుడు నందమూరి బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ సినిమా విడుదల సందర్భంగా ఆదివారం నాడు మధిర పట్టణం లో ఉదయం 7:00 గంటలకు మొదటి షో తో శాంతి థియేటర్ దగ్గర బాలకృష్ణ అభిమానులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అభిమాన సంఘం నాయకులు తాళ్లూరి హరీష్ బాబు ఆధ్వర్యం లో కర్నాటి దుర్గా శ్రీనివాసరావు, అరిగే శ్రీనివాసరావు, దుగ్గినేని రాజశేఖర్, బోడేపూడి గోపి, మామిళ్లపల్లి కృష్ణప్రసాద్ (కెపి) , వనమా సత్య, కొల్లూరి పిచ్చయ్య ,మామిళ్లపల్లి వర్మ, కిషోర్ అభిమానులు కేక్ కట్ చేసి జై బాలయ్య నినాదాలు చేశారు బాలకృష్ణ నటించిన డాకు మహారాజ్ ఘన విజయం సాధిస్తుందని తెలిపారు.

# శ్రీనివాస్ ను పరామర్శించిన మారెళ్ళ మల్లికార్జునరావు



తల్లాడ, జనవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్):

అనారోగ్యానికి గురై స్వగృహానికి చేరుకున్న ఎన్టీవో, ఎస్ న్యూస్ సీఈఓ ఇస్నపల్లి శ్రీనివాస్ రావుని కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్నారుగూడెం గ్రామ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకుంటూ విధులను నిర్వహించాలని సూచించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని తామంతా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట గ్రామ నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, గుమ్మ వలరాజు, తల్లాడ వ్యాపారి ఫణి కుమార్, కాటయ్య, కృష్ణయ్య ఉన్నారు.

## బిల్లుపాడులో కార్యక్రమానికి హాజరైన తుమ్మల యుగంధర్





**తల్లాడ, జనవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామానికి చెందిన సామినేని రామప్పారావు ఇంటికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు తుమ్మల యుగేందర్ హాజరయ్యారు ఆదివారం రామప్పారావు ఇంటి వద్ద ఉప్పలమ్మ వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుగంధర్ హాజరై ఎక్కడున్నా నాయకులను పలకరించారు అదేవిధంగా స్వర్గీయ జక్కంపూడి కృష్ణమూర్తి తనయుడు జక్కంపూడి కిషోర్తో కొద్దిసేపు మాట్లాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము, తూము వెంకటనారాయణ, దీవెల కృష్ణయ్య, అనుమోలు బుద్ధిసాగర్, గణేశుల రవి, పొట్రు శరత్ బాబు, పైడిపల్లి రవి, తుమ్మలపల్లి రమేష్, కాపా సుధాకర్, బేగ్ నాగులుమీరా, కటికి కిరణ్, తదితరులు ఉన్నారు.

## తల్లాడలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తల్లాడ, జనవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్):**

తల్లాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2000-2001 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. ఆనాటి గురువులు, పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకొని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. అనంతరం ఆనాటి గురువులను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అందరూ కలిసి భోజనాలు చేసి రోజంతా సరదాగా గడిపారు. కార్యక్రమంలో ఆనాటి హెచ్ఎం హేమలత, రామకృష్ణంరాజు, పూర్వ విద్యార్థుల పాల్గొన్నారు.

## మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బాల సౌజన్య కు శుభాకాంక్షలు

**-ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవ సారి ఎంపికైన దోబ్బల సౌజన్య కి నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియ చేసారు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



ఆదివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యం కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన కార్యక్రమంలో దొబ్బల సౌజన్య కి బొకే అందించి, శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియ చేసారు, ఈ సన్మాన కార్యక్రమంలో బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించిన సౌజన్య జిల్లాలో ఉన్న మహిళా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాలలో వెన్నుదన్నుగా నిలిచి, అనేక ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి ఆనాటి అధికార పార్టీ టీఆర్ఎస్ ను తీటగా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి తన వంతు పాత్ర పోషించారు, పార్టీలో కార్యకర్తగా ఉండడానికే భయపడి ఇంట్లో నుంచి బయటికి రాని పరిస్థితుల్లో ఒక మహిళగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాల పట్ల తనదైన శైలిలో నిరసనలు ధర్నాలు నిర్వహించి ఫైర్ బ్రాండ్ గా నిలిచారు. మహిళ లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై పోరాడి కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలత పెంచేలా చేశారు, ఆమె కార్యదక్షత గుర్తించిన సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ మరొకసారి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వారు పడ్డ కష్టానికి గీటు రాయి గా ఈ పదవి నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జల వెంకన్న, గజ్జి సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి భమ్మిడి శ్రీనివాస రావు, నగర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, త్రీ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు దేశబోయిన శ్రీశైలం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**తల్లాడ(వైరా), జనవరి 12 (ప్రజా జ్యోతి న్యూస్):**





ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సంక్రాంతి రవి కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను, పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, భారతదేశంలో కులమతాలకు అతీతంగా పేద,ధనిక,బేధంలేకుండా జరుపుకునే అత్యంత ప్రముకమైన పండుగ అన్నారు. ఈ పండుగ భౌగోళికపరంగా సూర్యుని మార్పునికూడా సూచిస్తుందని అన్నారు. ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు చైతన్య, లత, ధనమ్మ, ఎన్.ఎస్.ఎస్ పి.ఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీదు, రాము, నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడి పందాలు స్థావరాల పసిగట్టేందుకు డోన్ కెమెరాలు

**-కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు పోలీస్ కమిషనర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు జిల్లా సరిహద్దులో టాస్క్ ఫోర్స్ బృందాలు మూడు డోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బంధీగా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించామని అన్నారు. డోన్ కెమెరాల ద్వారా కోడి పందెలు, బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నామని అన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు


**కల్లూరు జనవరి 12(ప్రజా జ్యోతి):**

పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్ అంబెడ్కర్ విగ్రహం వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ,మండల సీనియర్ నాయకులు ఏనుగు సత్యం బాబు, యూత్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు,యాసా శ్రీకాంత్,పెద్దబోయిన శ్రీను,కుంచాలా గురవయ్య, మోహన్,రాజబోయిన శ్రీను,తోట సుబ్బారావు,భైర్ల కాంతారావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## అంకిరెడ్డి వారి ఫంక్షన్ లో పాల్గొన్న మంత్రి తుమ్మల,మట్టా,పసుమర్తి



**కల్లూరు జనవరి 12(ప్రజా జ్యోతి):**

కల్లూరు డి ఎన్ పి ఫంక్షన్ హాల్ లో మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి మనవడు తన్విక్ రాఘవరెడ్డి పుట్టినరోజు వేడుక,మనవరాలు తారా రెడ్డి అన్న ప్రాసన కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందారావు లు హాజరై చిన్నారులను అక్షింతలతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, ఆలకుంట నరసింహారావు,బొల్లెపోగు రవి,కాంగ్రెస్ మండల,గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం వివేకానందుడు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపల్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వివేకానందుడు యువతకు ఆదర్శమని వివేకానందుని బోధనలు పాటించిన యువత మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదుగుతారని తెలుపుతూ బలమే జీవనం బలహీనతే మరణం అన్న వివేకానంద సూక్తులు గుర్తు చేసుకున్నారు. స్వామి వివేకానంద మానవుడు తన అంతరాత్మను తెలుసుకొని ఆత్మజ్ఞాని అవ్వాలని అంతర్ముకుడైన మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడని బోధించారని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరిఅన్నారు. భారత జాతి గర్వించదగిన వ్యక్తి స్వామి వివేకానంద వారు విశ్వమత మహాసభలకు హాజరై భారత దేశ సనాతన ధర్మానికి ప్రతినిధిగా విశ్వ వేదిక పైన భారత దేశ కీర్తి పతాకను ఎగరవేసిన మహనీయుడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివేకానంద నుండి నేర్చుకోవలసిన విషయాలు విద్యార్థి దశ నుండే తెలుసుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లోనూ



ప్రతిభావంతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత రైల్వే ఉద్యోగి ఠాగూర్ ను ఆదర్శంగా తీసుకోవాలి

-బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి




**పాలేరు జనవరి12 ప్రజా జ్యోతి**

దేశంలోనే ప్రతిష్ఠాత్మకమైన ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత విద్యను అభ్యసించి,కేంద్ర ప్రభుత్వ సంస్థ దక్షణ మధ్య రైల్వేలో సూపరింటెండెంట్ గా ఉద్యోగం సాధించి కూసుమంచి పేరు ప్రఖ్యాతలు ఇనుమడింప చేసిన దాసోజు రవీంద్ర నాథ్ ఠాగూర్ నిరుద్యోగ యువతకు స్ఫూర్తిదాయమని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం నిర్వహించిన జాతీయ యువజనోత్సవం సందర్భంగా రవీంద్రనాథ్ ఠాగూర్ కి పుష్పగుచ్ఛం అందజేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓ వైపు ఉద్యోగం చేస్తూనే,మరోవైపు సామాజిక కార్యక్రమాలు చేస్తూ సమాజంలో బాధ్యత గల పౌరునిగా నిలిచారని తెలిపారు.సామాన్య కుటుంబంలో జన్మించి కష్ట నష్టాలను ఎదుర్కొని స్వయంకృషితో ఉన్నత స్థానానికి చేరుకున్నారన్నారు. నిరుపేదలకు ఆర్థిక సాయం,విద్యార్థులకి గురుకుల,నవోదయ వంటి పోటీపరీక్షల శిక్షణ అందించి ప్రజల మన్ననలు పొందారన్నారు. అంతే కాకుండా నిరుద్యోగ యువతకు దిక్సూచిగా స్థానిక గ్రంథాలయంలో పలు రకాల పోటీ పరీక్షల పుస్తకాలను తోటి స్నేహితులతో కలిసి వితరణగా అందించి ప్రత్యేక స్థానం సంపాదించారని ఉపేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవింద వెంకట్,కొక్కిరేణి నరేష్,విక్రమ్,గుండా విజయ్ పాల్ రెడ్డి,పిట్టల వేణు,అర్వపల్లి ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

-ప్రజా సమస్యలు వార్తలు ప్రభుత్వానికి చేరవేసేది ప్రజా జ్యోతి పొంగులేటి.

**ఖమ్మం జనవరి12 ప్రజా జ్యోతి.**



ప్రజలు నిరంతరం ఎదుర్కొంటున్న సమస్యల ను వార్తల రూపంలో ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమస్యలు చేరవేయడమే లక్ష్యంగా ప్రజాజ్యోతి దినపత్రిక పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవిన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖమ్మం ఎస్ఆర్ కన్వెన్షన్ లో ఆయన ప్రజా జ్యోతి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఇంకా దినదినాభివృద్ధికి వృద్ధి చెందుతూ ప్రజలకు మారింత సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుంబూరి దయాకర్ రెడ్డి ఖమ్మం జిల్లా బ్యూరో శ్రీనివాస్,సత్తుపల్లి ఆర్ సి శ్రీనివాసరావు, పాలేరు ఆర్సి శ్రీనివాస్

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

-తెలిపిన కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకులు బెల్లంకొండ కిరణ్



పాలేరు జనవరి12 ప్రజా జ్యోతి

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలందరికీ మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బెల్లంకొండ కిరణ్ భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ బెల్లంకొండ తన సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

## ఖమ్మం పట్టణానికి చెందిన కిరణ్, రోడ్డు ప్రమాదంలో మృతి





జనవరి12 ప్రజా జ్యోతి :

హైదరాబాద్ నుండి ఖమ్మం వెళ్తున్న కిరణ్ వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ ప్రమాదం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం అక్కల దేవి గూడెం సూర్యపేట ఖమ్మం జాతీయ రహదారిపై జరిగింది. గుర్తుతెలియని కారు ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోలీస్ లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మార్చురికి తరలించారు.

## రెండోసారి బిజెపి పెనుబల్లి మండల అధ్యక్షులుగా బొర్రా నరసింహారావు

పెనుబల్లి, జనవరి 12, ప్రజాజ్యోతి:

భారతీయ జనతా పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సంస్థాగతంగా ప్రజాస్వామ్య బద్ధంగా జాతీయ రాష్ట్ర, జిల్లా మండలాధ్యక్షుల నియామకం చేస్తూ ఉంటుంది. దానిలో భాగంగా పెనుబల్లి మండల బిజెపి అధ్యక్షులుగా రెండవసారి బొర్రా నరసింహారావును తిరిగి నియామకం చేయటం జరిగింది. బొర్రానరసింహారావు మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా, రాష్ట్ర పార్టీ ఆయనను తిరిగి నియామకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బొర్రా నరసింహారావు మాట్లాడుతూ రెండవసారి తన మీద నమ్మకంతో, విశ్వాసంతో తిరిగి నియమించడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో పార్టీ అభివృద్ధికి మరింత ఉత్సాహంతో పనిచేస్తానని వారన్నారు. రెండవసారి నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. అంతేగాక ఈ నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరు



రామలింగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిత్రా, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ల వీరంరాజు లకు ధన్యవాదాలు తెలిపారు.

## అన్న ఆజ్ఞ వేశాడు.. తమ్ముడు ఆచరించాడు

- నేడు కూసుమంచి మండలంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభం
- నిర్ణీత గడువులో ఇంటి నిర్మాణం పూర్తి చేసిన గుత్తేదారు కంచర్ల జీవన్ రెడ్డి పై ప్రశంసల వర్షం
- సకల సౌకర్యాలతో ఇందిరమ్మ మోడల్ హౌస్ రెడీ

పాలేరు జనవరి 12 ప్రజా జ్యోతి



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పూర్తయింది. కూసుమంచి మండలంలో గత సంవత్సరం డిసెంబర్ 13న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూమి పూజ చేసి, జనవరి 13 నాటికి ఇంటి నిర్మాణం పూర్తి చేసి అందించాలని గుత్తేదారు కంచర్ల జీవన్ రెడ్డిని ఆదేశించగా నిర్విరామంగా రాత్రి పగలు శ్రమించి కంచర్ల జీవన్ రెడ్డి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ ఇంటి నిర్మాణం పూర్తి కావడంలో ఖమ్మం కూసుమంచి క్యాంపు కార్యాలయాల ఇన్చార్జులు తుంబూరు దయాకర్ రెడ్డి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి సూచనలు సలహాలు ఎంతో ముందుకు నడిపించాయని కంచర్ల జీవన్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఆదివారం ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులతో కలిసి జీవన్ రెడ్డి ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఇంటిని సకాలంలో నిర్మించి పూర్తి చేసి అందించడం జరుగుతుందని తెలిపారు. అధికారులు తగిన సహకారం అందించడంతోనే ఇది పూర్తయిందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్, పంచాయతీరాజ్ డి డి లు , ఏఈలు, రెవిన్యూ శాఖ సహకారం మరువలేనిదని కొనియాడారు. ప్రజలు కలలు కంటున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నమూనా ఇల్లు పూర్తి చేయడం ఎంతో సంతోషంగా ఉందని గుత్తేదారు అన్నారు. ఇంటి నిర్మాణ పనులు మొత్తం పూర్తయ్యాయని నేడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచేతుల మీదుగా ఇంటిని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి భీమ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవికుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కొండ శ్రీనివాసరావు, మండల నాయకులు బాసు నాయక్, పెంద్ర.అంజయ్య, శేఖర్ రెడ్డి, జనార్దన్ గౌడ్, కొండ మైపాల్, చాట్ల పరశురాం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

పాలేరు జనవరి12 ప్రజా జ్యోతి

తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులు అలంకరించుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకోవాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో



ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ ఆయన సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.